సివిల్స్ ర్యాంకర్ సాయి అలేఖ్యకు సన్మానం

అలేఖ్యను అభినందిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 22: సివిల్స్ ఫలితాల్లో 938వ ర్యాంక్ సాధించిన రావూరి సాయిఅలేఖ్యను ఖమ్మంలోని త్రివేణి పాఠశాల బాధ్యులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల బాధ్యులు మాట్లాడుతూ.. సాయి అలేఖ్య తమ పాఠశాలలో ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిందని, టెన్త్‌లో 559 మార్కులతో ఉత్తీర్ణత సాధించిందని గుర్తుచేశారు. అనంతరం సాయిఅలేఖ్య మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం కృషి చేస్తే విజయం అసాధ్యమేమీ కాదని స్పష్టం చేశారు. అనంతరం సాయి అలేఖ్యను పాఠశాల బాధ్యులు సన్మానించారు. చైర్మన్ వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీహెచ్ అప్పారావు,మురళీకృష్ణ, రాజేంద్రప్రసాద్, స్వప్న, ముస్తఫా, అశోక్ తదితరులు పాల్గొన్నారు. సాయి అలేఖ్యను ఖమ్మం సెంచరీ పాఠశాల యాజమాన్య బాధ్యులు కూడా సన్మానించారు. అలేఖ్య తల్లిదండ్రులతోపాటు పాఠశాల కరస్పాండెంట్ డీవీఎస్ ప్రభాకర్‌రావు, డైరెక్టర్లు మాధవిలత, స్వరూప, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అలేఖ్యకు కలెక్టర్, సీపీ అభినందన

మామిళ్లగూడెం, ఏప్రిల్ 22: ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో 938వ ర్యాంక్ సాధించిన జిల్లాకు చెందిన సాయి అలేఖ్యను కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ సునీల్‌దత్ సోమవారం వేర్వేరుగా అభినందించి సన్మానించారు. బోనకల్లు మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన రావూరి ప్రకాశ్‌రావు మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్. ఇతడి కుమార్తె సాయి అలేఖ్య. ఇటీవల విడుదలైన 2023 సివిల్స్ ఫలితాల్లో ఈమె 938వ ర్యాంక్ సాధించింది. ఈ మేరకు సోమవారం తన తల్లిదండ్రులతో కలిసి ఖమ్మం వచ్చి కలెక్టర్, సీపీలను వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందించింది. దీంతో వారు ఆమెను శాలువాలతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఏఎస్పీ అవినాష్‌కుమార్, సాయి అలేఖ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులను పరిశీలించిన డీఆర్‌డీవో

సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్‌డీవో

ముదిగొండ, ఏప్రిల్ 22: మండలంలోని లక్ష్మీపురం, సువర్ణాపురం గ్రామాల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులను డీఆర్‌డీవో సన్యాసయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి పనుల వివరాలు తెలుసుకుని రికార్డులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. అనంతరం వెంకటాపురంలోని నర్సరీని సందర్శించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి, ఈజీఎస్ ఏపీవో రంగ నాయకమ్మ, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

108 టెక్నీషియన్‌కు ఉత్తమ అవార్డు

మధిర, ఏప్రిల్ 22: పట్టణానికి చెందిన గజ్జలకొండ శివనాగేశ్వరరావు 108లో టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 108 అత్యవసర సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో రాష్ట్ర లెవల్‌బెస్ట్ ఈఎంటీ అవార్డును సోమవారం హైదరాబాద్‌లోని జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ హెడ్ ఎంఏ ఖలీద్, డైరెక్టర్ వెంకటేశం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. శివనాగేశ్వరరావు 108 ప్రోగ్రాం మేనేజర్ జాన్‌సైదా, భూమా నాగేంద్ర, నజీర్, శివకుమార్, తోటి ఉద్యోగస్తులు, కుటుంబసభ్యులు అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-1 బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కాగుల యల్లమ్మ** W/o: **మల్లయ్య**, **వయస్సు** : 42సం||లు, **వృత్తి: గృహిణి**, **నివాసం**: హైదర్‌సాయిపేట గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం రెవిన్యూ గ్రామ సర్వే నెం. 128,129/అ, 129/ఇ మరియు 129/ఈ మింజుమలే, ప్లాటు నెం. 36లోని నివేశన సముదాయంలో గల ఖాళీ స్థల విస్తీర్ణము : 115.11 చ||గ|| సమము 96.24 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 6038/2013**, ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. ఏ వార్డు, బ్లాకునకు సంబంధించినది కానటువంటి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : 18 ఫీట్ల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర** : ఇతరుల భూమి, **ఉత్తరం** : ప్లాటు నెం.37, **దక్షిణం** : ప్లాటు నెం : 35.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-3 బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మహ్మద్ నసీరుద్దీన్** S/o: **అజీముద్దీన్**, **వయస్సు** : 38సం||లు, **వృత్తి:** బిజినెస్, **నివాసం**: ఇ.నెం. 2-98/A, నాయుడుపేట, పెద్దతండ గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ ఖమ్మం రూరల్ మండలం, గుర్రాలపాడు గ్రామపంచాయితీ, గుర్రాలపాడు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 30 మరియు 54 కాకతీయ నగర్ నందు గల ప్లాటు నెంబరు 141, **డాక్యుమెంట్ నెం. 1728/2022**, విస్తీర్ణము : 256-66 చ||గ|| = 214-57 చ||మీ|| గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెంబరు 140, **పడమర** : ప్లాటు నెంబరు 142, **ఉత్తరం** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : ప్లాటు నెంబరు 132.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మైలవరపు ఉష** W/o: **వెంకటరామకృష్ణ**, **వయస్సు** : 52సం||లు, **వృత్తి: ప్రైవేటు ఉద్యోగి**, **నివాసం**: ఇ.నెం. 10-4-30, మామిళ్ళగూడెం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ సబ్ రిజిస్ట్రారు కూసుమంచి, రఘునాథపాలెం (లోగడ ఖమ్మం అర్బన్) మండలం, కోటపాడు గ్రామపంచాయితీ పరిధిలో చిమ్మపూడి రెవిన్యూ గ్రామ సర్వే నెంబరు : 360/అ/4/2, 361/అ/1/2, 361/ఉ/2, 363/అ/1/1/2 మిం.లే, **డాక్యుమెంట్ నెం. 568/2019**, ప్లాటు నెం. 13, విస్తీర్ణము : 133-33 చ||గ||, ప్లాటు నెం. 14, విస్తీర్ణము : 133-33 చ||గ||, ప్లాటు నెం. 36, విస్తీర్ణము : 150-00చ||గ||, వెరశి ఏకఖండముగా గల మొత్తం విస్తీర్ణము : 416-66 = 348-36చ||మీ|| గల స్థిరాస్తి నివేశన ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు** : కోయచలక నుండి కోటపాడు పోవు రోడ్డు, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.12 & 37, **దక్షిణం** : ప్లాటు నెం : 15 & 35.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మొరు సుధానాగమణి** W/o: **తోటమళ్ళ శ్రీనివాసరావు**, **వయస్సు** : 33సం||లు, **వృత్తి:** ప్రైవేటు ఉద్యోగి, **నివాసం**: ఇ.నెం. 5-1-214/1, చర్చికాంపౌండ్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, ఖమ్మం రూరల్ రెవిన్యూ మండల పరిధిలోని వెంకటగిరి గ్రామపంచాయితీ పరిధిలోని గుదిమళ్ళ రెవిన్యూ గ్రామంలోని సర్వే నెం. 351/అ4 మింజుమలే, **డాక్యుమెంట్ నెం. 8883/2021**, ఏ వార్డునకు, ఏ బ్లాకునకు చెందనటువంటి నివేశన ఖాళీ స్థలము, ప్లాటు నెంబరు :2, విస్తీర్ణము : 148.50చ|| గ|| = 124.16 చ||మీ'' గలట్టి ఈ విక్రయాస్తికి సరిహద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 23, **పడమర** : ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.3, **దక్షిణం** : ప్లాటు నెం. 1.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

కాంగ్రెస్‌కు మళ్లీ ఓటుతోనే గుణపాఠం చెప్పాలి

నామా నాగేశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22: మాయ మాటలు చెప్పి అమలు చేయలేని హామీలు ఇచ్చి మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతోనే మళ్లీ తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని పిండిప్రోలులో సోమవారం రాత్రి జరిగిన బీఆర్‌ఎస్ మండల స్థాయి నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలను ఏఒక్కటి అమలుచేయలేదని వివరించారు. గడిచిన పదేళ్లలో బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. స్థానికుడినైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి గడిచిన నాలుగు నెలల్లో చేసింది శూన్యమని అన్నారు. పాలేరు రిజర్వాయర్‌ను ఎండబెట్టి రైతులకు నోట్లో మట్టి కొట్టారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాలో బీసీ వ్యక్తి కూరాకుల నాగభూషణాన్ని డీసీసీబీ అధ్యక్ష పదవి నుంచి తప్పించారన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్ని నిలిపివేశారని తెలిపారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు. ప్రతి కుటుంబ సభ్యుడిగా మెలిగానని ఓడిపోవడం బాధ కలిగించదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌కు మద్దతు పలకాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ మంత్రి వర్గంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యత లేదన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, చామకూరి రాజు, ఆలస్యం నాగేశ్వరావు, సలీం పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులు జవాబుదారీగా ఉండాలి

గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శ్రద్ధతో సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

ప్రత్యేకాధికారుల సమాశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 22: గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు, వడగాలులు తదితర అంశాలపై గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో నూతన కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని ఆయా సమస్యలపై ప్రత్యేక అధికారులు దృష్టిసారించాలని, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పారిశుధ్యంపై చర్యలు తీసుకొని గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాముఖ్యతనివ్వాలని, ఎక్కడా తాగునీటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి వనరులను గుర్తించి అందుబాటులో ఉంచాలన్నారు. బోర్ల ఫ్లషింగ్ చేయాలని, అవసరమైన మరమ్మతులు చేయాలని, పంపుసెట్లన్నీ పని చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రైవేటు నీటి వనరులను లీజుకు తీసుకోవాలన్నారు. ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాల్సి ఉన్న చోట గ్రామ పంచాయతీల ట్యాంకర్లను వినియోగించాలన్నారు. నర్సరీలు, విద్యుద్దీపాలు, మురుగు కాల్వలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంటి పన్నులు, నాలా పన్నులు, లే అవుట్ అనుమతుల పనులు సక్రమంగా వసూలు చేయాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాల విడుదల గురించి వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వడదెబ్బ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు అన్ని జాగ్రత్తలూ వివరించాలన్నారు. నీడ, తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా అధికారులు వినోద్, సన్యాసయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం

కాంటాలు వేసిన ధాన్యం

వైరారూరల్, ఏప్రిల్ 22: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎక్కడికక్కడే ఉన్నాయి. అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం మొత్తం తడిచిపోయాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులకు కన్నీరు మిగిల్చాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

నేడు బీఆర్‌ఎస్ సమ్మేళనం

సత్తుపల్లి, ఏప్రిల్ 22: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ సోషల్ మీడియా, యువజన విభాగం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఉదయం 9 గంటలకు సిద్ధారం రోడ్‌లోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఒక ప్రకటనలోఏ తెలిపారు. సమ్మేళనానికి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వరరావు హాజరవుతారన్నారు. నియోజకవర్గ పరిధిలోని యువజన విభాగం, నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి, ఏప్రిల్ 22: మండలంలోని 11కేవీ రామగోవిందాపురం, ఆర్‌డబ్ల్యూఎస్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ సుజాత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అవగాహన సదస్సు

బోనకల్లు, ఏప్రిల్ 22: మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఎర్లీచైల్డ్ కేర్, ఎడ్యుకేషన్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. బ్రాహ్మణపల్లి ప్రాథమి పాఠశాల హెచ్‌ఎం గుగులోత్ రామకృష్ణ ఐదేండ్లు నిండిన ప్రతిఒక్కరిని తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు కొంగర బేబి, వైద్య సిబ్బంది శ్రీలక్ష్మి, మౌనిక పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బోనకల్లు, ఏప్రిల్ 22: తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్‌రావు సోమవారం ప్రారంభించారు. మైసూర్, విష్ణు, సైదా తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి (నేలకొండపల్లి), ఏప్రిల్ 22: నేలకొండపల్లిలోని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మేనేజర్ బానోత్ వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు.

తాగునీటి బోరు ప్రారంభం

చింతకాని, ఏప్రిల్ 22: మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో రూ.45వేలతో ఏర్పాటు చేసిన తాగునీటి బోరును దాత తోటకూర వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు, సైదేశ్వరరావు, విశ్వనాథం, బసవయ్య, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

మృతదేహం లభ్యం

చింతకాని, ఏప్రిల్ 22: మండలంలోని వందనం గ్రామ సమీపంలో ఓ రైతు పొలంలో 50 నుంచి 55 మధ్య వయస్సు ఉన్న గుర్తు తెలియని మహిళ మృతదేహం సోమవారం ఉదయం గుర్తించామని చింతకాని ఎస్సై నాగులమీరా తెలిపారు. వందనం కార్యదర్శి చెవుల మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఘనంగా లెనిన్ జయంతి

వైరాటౌన్, ఏప్రిల్ 22 : సోవియట్ విప్లవ పితామహుడు లెనిన్ జయంతిని స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. తొలుత లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం భగత్ అధ్యయన కేంద్రం ప్రారంభించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, పుప్పాల నాగరాజు, నాయకులు అజయ్, హేమంత్, గణేశ్ పాల్గొన్నారు.

'దళితులను మోసం చేస్తున్న మోదీ'

వేంసూరు, ఏప్రిల్ 22: దళితులను మోదీ మోసం చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం బీకేఎంయూ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ అన్నారు. సోమవారం వేంసూరులో కిన్నెర మారయ్య అధ్యక్షతన జరిగిన దళిత హక్కుల పోరాట సమితి మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం వేంసూరు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మారయ్య మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకట్, శ్రీలత, సత్యావతి, ఎస్‌కే హమీద్, షేక్ రంజాన్‌బీ, మౌలన్‌బీ, రాధిక, మాధవీ, సత్యవాణి, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ ఉద్యోగి సస్పెన్షన్

కారేపల్లి, ఏప్రిల్ 22: కారేపల్లిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పగడాల మోహన్‌కృష్ణను సస్పెండ్ చేస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ తన్నీరు శ్రీకాంత్‌రావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానం పరిధిలో ఎండోమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే సంతలో అవకతవకలు జరుగుతున్నట్లుగా డిప్యూటీ కమిషనర్ కొందరు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు డిప్యూటీ కమిషనర్ ఆదివారం కారేపల్లి సంతను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయన స్వయంగా పలు అవకతవకలను గుర్తించారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

వైరాటౌన్, ఏప్రిల్ 22: మండలంలోని సోమవరం గ్రామానికి చెందిన సామినేని రాంబాబు కుమారుడు సామినేని నవీన్‌రాజా(29), కోడలు సామినేని భార్గవి (24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లాలో సోమవారం చోటుచేసుకున్నది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుంచి కారులో విజయవాడ వెళ్తున్న నవీన్‌రాజా, భార్గవి సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందాపురం వద్ద ఆగివున్న కంటైనర్ కిందకు కారు దూసుకుపోవడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. నవీన్‌రాజా విజయవాడ శ్రీచైతన్య కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. మృతదేహాలను సోమవారం గ్రామానికి తీసుకువచ్చారు.

ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

మధిర, ఏప్రిల్ 22: పట్టణంలోని సుశీల డిగ్రీ కళాశాల రోడ్డులో ఆదరణ సేవ ఫౌండేషన్‌లో మున్సిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత, భరత్ విద్యాసంస్థల కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిహారిణి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

రఘునాథపాలెం, ఏప్రిల్ 22: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందిన ఘటన ఖమ్మం సమీపంలోని ఇల్లెందు రోడ్డులో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఖానాపురం హవేలీ పోలీసుల కథనం ప్రకారం.. రఘునాథపాలెం మండలం బావోజీతండాకు చెందిన హల్యానాయక్ (70) సోమవారం తన ఇంట్లో జరిగే శుభ కార్యం నిమిత్తం కూరగాయల కోసం ఖమ్మం రైతుమార్కెట్‌కు టీవీఎస్ మోపెడ్ వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇల్లెందు రోడ్డు ఖానాపురం చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆ వేగానికి ఇతడి వాహనం అదుపు తప్పి ఎదురుగా ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హల్యానాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతున్న ట్రాక్టర్ డ్రైవర్ మృతి

కొణిజర్ల, ఏప్రిల్ 22: పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. కొణిజర్ల పంచాయతీ కార్యదర్శి తనను పంచాయతీ ట్రాక్టర్‌కు డ్రైవర్‌గా అనుమతించడం లేదని ఆరోపిస్తూ మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్(40) సెల్ఫీ వీడియో తీసుకొని మార్చి 28న పురుగుమందు తాగాడు. ప్రసాద్ విధుల పట్ల అలసత్వంగా ఉంటున్నాడనే కారణంతో కార్యదర్శి అనుమతించలేదు. అనంతరం ప్రసాద్ పలువురు నాయకులతో సిఫారసు చేయించుకొని మళ్లీ డ్రైవర్‌గా వెళ్లేందుకు యత్నించగా సెక్రటరీ నిరాకరించడంతో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా 24 రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 22: సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఉచిత శిక్షణ ఇస్తామని, అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగులు, సింగరేణి ప్రాజెక్టు ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాస్మోరాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డీటీపీ, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు 38 వృత్తి కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. కాస్మోటాలజీ కోర్సుకు మినహా మిగిలిన ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, 10వ తరగతి పాస్ అయి ఉండాలని, ఒక్కో బ్యాచ్‌కు 20 మందికి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 18 నుంచి 42 ఏళ్ల యువతీ, యువకులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ఎస్సీసీఎల్ వెబ్‌సైట్ ద్వారా (www.Scclmines.com/apprenticeship) 30వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని, పూర్తి వివరాలకు ఎంవీటీసీ రుద్రంపూర్ కొత్తగూడెం ఏరియా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మండలంలో పర్యటించిన రాష్ట్రస్థాయి అధికారులు

పంటలను పరిశీలించిన అధికారులు

పెనుబల్లి, ఏప్రిల్ 22: వరిపంట కోత ప్రయోగం ద్వారా దిగుబడి అంచనా వేసి ప్రణాళికను సిద్ధం చేసేందుకు హైదరాబాద్ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అధికారుల బృందం సోమవారం మండలంలోని గౌరారంలో పర్యటించింది. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి అనే రైతు సాగు చేస్తున్న వరి పంట పొలాన్ని పరిశీలించి 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో వరి పంటను కోసం ప్రయోగం నిర్వహించారు. కార్యక్రమంలో అర్థ గణాంకశాఖ అధికారులు రామభద్రం, ఉపగణాంక అధికారి కే వెంకట్రావు, గణాంక అధికారి కే వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, మండల గణాంక అధికారి రఘు, రైతులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఓఆర్‌ఎస్ పంపిణీ

సత్తుపల్లి, ఏప్రిల్ 22: కల్లూరు బస్టాండ్‌లో టీం సత్తుపల్లి, కల్లూరు ప్రభుత్వ వైద్యశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని కల్లూరు ప్రభుత్వ వైద్యాధికారి నవ్యకాంత్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్‌ఎస్ వేసవిలో ఉపశమనాన్ని కలిగిస్తుందన్నారు. కల్లూరు బస్టాండ్‌లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ట్రాఫిక్ గైడ్ వెంకటేశ్, ప్రయాణికులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులంలో విద్యార్థులకు లక్కీడ్రా

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 22: పట్టణంలోని గుడిపాడు రోడ్‌లోగల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకున్న నాన్ మైనార్టీ విద్యార్థులకు ఈ నెల 24న లక్కీడ్రా నిర్వహిస్తామని గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ కే వెంకటరామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లక్కీడిప్‌లో రిజర్వేషన్ నియమావళి ప్రకారం బీసీ-10, ఎస్సీ 5, ఎస్టీ 3, ఓసీ-2 సీట్లకు లక్కీడ్రా నిర్వహిస్తామని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాలకు సకాలంలో హాజరుకావాలని కోరారు.

సత్తుపల్లికి చేరిన సీయూ, వీవీ ప్యాట్స్

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 22: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం సత్తుపల్లి నియోజకవర్గానికి కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్స్ ఆదివారం రాత్రి సత్తుపల్లి స్ట్రాంగ్ రూమ్‌కు చేరాయి. 354 సీయూ, బ్యాలెట్ యూనిట్లు, వీటితో పాటు 411 వీవీ ప్యాట్లను జ్యోతి నిలయం స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. స్ట్రాంగ్‌రూమ్‌ను సీజ్ చేసి సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్, ఏసీపీ అనిశెట్టి రఘు, తహసీల్దార్ యోగేశ్వరరావు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

పెనుబల్లి: సండ్రను సన్మానిస్తున్న అర్చకులు

రఘునాథపాలెం : ప్రతిష్ఠా మహోత్సవాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

పెనుబల్లి, ఏప్రిల్ 22: మండలంలోని తాళ్లపెంటలో సోమవారం ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాలను పునఃప్రతిష్ఠించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు గుర్రం గోవర్ధన్ ఆధ్వర్యంలో సండ్రను సత్కరించారు. తాళ్లపెంట, కర్రాలపాడు, బ్రహ్మలకుంట గ్రామాల భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అన్నదానంలో పాల్గొన్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరుకున్నారు.

బీరప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ

వేంసూరు, ఏప్రిల్ 22: మండలంలోని కందుకూరు గ్రామంలోని కామరాతి దేవి, బీరప్పస్వామి ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్తుపల్లి మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

అంకమ్మతల్లి ప్రతిష్ఠ

మధిరరూరల్, ఏప్రిల్ 22: మండలంలోని మాటూరుపేటలో నూతనంగా నిర్మించిన అంకమ్మ ఆలయంలో అంకమ్మ, పోతురాజు స్వాముల విగ్రహాలను సోమవారం ప్రతిష్ఠించారు. గడ్డం వారి కుటుంబీకులు, గ్రామస్తులు, బంధువులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అండ్ సెక్రటరీ గడ్డం వెంకటేశ్వరరావు, గడ్డం రమేశ్, కోశాధికారి పుల్లారావు, గౌరవ అధ్యక్షుడు భద్రయ్య, శ్రీను, వాసు, రవి, సుబ్బారావు పాల్గొన్నారు.

ఈర్లపూడిలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ

రఘునాథపాలెం, ఏప్రిల్ 22: మండలంలోని ఈర్లపూడి గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. రెండు రోజులుగా వేదపండితుల మంత్రోచ్చారణలతో గ్రామం మార్మోగుతోంది. ఈ ఉత్సవం సందర్భంగా సోమవారం గ్రామంలోని ప్రతి ఇల్లూ సందడిగా కనిపించింది. గ్రామస్తులు తమ ఇంటి ఆడబిడ్డలను, బంధువులను తమ ఇళ్లకు ఆహ్వానించి నూతన వస్త్రాలు సమర్పించుకున్నారు.మాజీ సర్పంచ్ దేవ్‌సింగ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

26న విగ్రహ ప్రతిష్ఠ

ఎర్రుపాలెం, ఏప్రిల్ 22: ఎర్రుపాలెంలో నూతనంగా నిర్మించిన దాసాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 26న విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠలు

కారేపల్లి, ఏప్రిల్ 22: మండలంలోని పాత కమలాపురం, భాగ్యనగర్‌తండా గ్రామాల్లో ధ్వజస్థంభ ప్రతిష్ఠ పూజలను గ్రామస్తులు సోమవారం జరిపారు. మూడురోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం హోమగుండ పూజతో ముగించారు.

నేటి నుంచి గురువమ్మ జాతర

కారేపల్లి, ఏప్రిల్ 22: మండలంలోని పేరుపల్లి గ్రామంలో మంగళవారం నుంచి గురువమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న అమ్మవారికి నిత్యపూజలు, పసుపు కుంకుమలు, 24న జలబిందెలు, 25న అమ్మవారి కల్యాణం, ఊరేగింపు, 26న పూలకప్పెర, 27న గ్రామసభలు, 28న బోనాలను సమర్పిస్తారని పేర్కొన్నారు.